# ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు సర్వం సిద్ధం



వివరాలు మెయిన్‌లో...

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం | 11 మే, 2026 | పేజీలు : 04

### పాలిటెక్నిక్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ – 2026

# పరీక్షా కేంద్రాల వద్ద 163 సెక్షన్

### పోలీస్ కమిషనర్ వెల్లడి



**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈనెల 13న పాలిటెక్నిక్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ 2026 పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ అమలులో ఉంటుందని, నిజామాబాద్ నగరంలో మొత్తం 15 ఎగ్జామినేషన్ సెంటర్‌లలో పోలీసుశాఖ తరఫున కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకున్నట్టు నిజామాబాద్ పోలీసు కమిషనర్ పి. సాయి చైతన్య అన్నారు. పరీక్షలు జరిగే రోజు 13న ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు పరీక్షా కేంద్రం పరిసర ప్రాంతాల్లో సెక్షన్ 163 అమలులో ఉంటుందని వెల్లడించారు. ఈ ఉత్తర్వుల ప్రకారం పరీక్షా కేంద్రాల చుట్టు వంద మీటర్ల పరిధిలో ఇద్దరికి మించి గుంపులుగా చేరడం నిషేదం, ఇంటర్నెట్ సెంటర్లు, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలను తప్పనిసరిగా మూసివేయాలని సంబంధిత యజమానులకు సూచనలు జారీచేసినట్టు తెలిపారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పోలీసు అధికారులు, సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయబడుతుందని, కేంద్రాల వద్ద అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఉంచుతామని పోలీసు కమిషనర్ తెలిపారు. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరీక్షలు రాసే విద్యార్థులందరు ప్రశాంతంగా, ఆత్మ విశ్వాసంతో పరీక్షలు రాసి విజయవంతంగా ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు.

# రోడ్డుపైకి మిషన్ భగీరథ నీరు



**ప్రజాపక్షం / దిలావర్‌పూర్ :** మండలంలోని వడ్డెపల్లి ఎక్స్‌రోడ్డు నుండి గ్రామానికి వెళ్ళే రోడ్డు పక్కన మిషన్ భగీరథకు చెందిన పైప్‌లైన్ లీకేజీ వల్ల నీళ్ళు రోడ్డుపై పారుతున్నాయి. రోడ్డుపై వెళ్ళే వాహనాలకు, ప్రజలకు ఇబ్బందికరంగా మారింది. మిషన్ భగీరథ అధికారుల నిర్లక్ష్యం వల్ల 15 రోజులు అయినప్పటికీ మరమ్మత్తులు చేయకపోవడంతో మంచినీరు వృధాగా పంట పొలంలోకి వెళ్ళడం జరుగుతుంది. ఈ యొక్క లీకేజీ వల్ల వడ్డెపల్లి, మాయాపూర్, కంజర్, మల్లాపూర్, సాంగ్వి గ్రామాలకు వెళ్ళవలసిన నీళ్ళు లీకేజీ వల్ల సరిపడ ట్యాంకులకు చేరడం లేదు. అధికారులు స్పందించి మరమ్మత్తులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.





వివరాలు మెయిన్‌లో...

# నిరుపేదకు సేవ చేయడం వరం

# పకడ్బందీగా బాసర మాస్టర్ ప్లాన్ అమలు



వివరాలు మెయిన్‌లో...

# ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు



వివరాలు మెయిన్‌లో...

# ప్రజల గుండెల్లో జువ్వాడి చిరస్మరణీయులు

## మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మీ

ప్రజాపక్షం/ధర్మపురి : నిరంతరం ప్రాంత అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దివంగత మాజీమంత్రి జువ్వాడి రత్నాకర్ రావు ప్రజల గుండెల్లో చిరస్మరణీయులుగా నిలిచి ఉంటారని ధర్మపురి పురపాలక సంఘం చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి రాజేష్ అన్నారు.స్వర్గీయ మాజీమంత్రి రత్నాకర్ రావు 6వ వర్ధంతి వేడుకలను ఆదివారం ఆయన కుమారుడు, ధర్మపురి దేవస్థానం మాజీ అధ్యక్షులు జువ్వాడి కృష్ణారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు, వివిధ పార్టీల నాయకులు దివంగత మహానేత జువ్వాడి కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ నాగలక్ష్మి మాట్లాడుతూ.. మాజీమంత్రి స్వర్గీయ రత్నాకర్ రావు నిరాడంబరత్వాన్ని కొరుతూ విలువలతో కూడిన రాజకీయ జీవితం గడిపారని గుర్తుచేసుకున్నారు.ముఖ్యంగా ధర్మపురి ప్రాంతాభివృద్ధికి ఆయన చేసిన అభివృద్ధి కార్యక్రమాలు మరవలేనివన్నారు.రైతుల



సంక్షేమం కోసం అనుక్షణం తపనపడిన జువ్వాడి రత్నాకర్ రావు లాంటి మహానేత నేటి రాజకీయ నాయకులందరికీ ఆదర్శమని తెలిపారు.ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు,మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సంగి సత్తెమ్మ,ధర్మపురి,బుగ్గారం మాజీ జెడ్పిటిసి సభ్యులు సౌళ్ల భీమయ్య, బాధినేని రాజేందర్,కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు వేముల రాజేష్,నాయకులు సాయిని శ్రీనివాస్,కస్తూరి శ్రీనివాస్,ఇనుగంటి వినోద్ రావు, అక్కనపెల్లి రాజేందర్,అలీం, వైకుంఠం,బొడ్ల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# పబ్లిక్ స్కూల్ ఏర్పాటుతో ఎడ్యుకేషన్ హబ్‌గా కొడిమ్యాల

ప్రజాపక్షం /కొడిమ్యాల:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన తెలంగాణ పబ్లిక్ స్కూల్ పథకం కింద కొడిమ్యాల మండల కేంద్రంలో పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేస్తే మండలం విద్యా హబ్‌గా మారుతుందని సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో కొత్తగా 100 పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేయాలని మంత్రివర్గం నిర్ణయించిన నేపథ్యంలో శుక్రవారం కొడిమ్యాల గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ జీవన్ రెడ్డి మాట్లాడుతూ, కొడిమ్యాల మండల కేంద్రం పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు అన్ని విధాలా అనుకూలంగా ఉందన్నారు. పబ్లిక్ స్కూల్ వస్తే పేద, మధ్య తరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందని తెలిపారు.ఈ విషయమై త్వరలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గారిని కలిసి మండల కేంద్రంలో స్కూల్ ఏర్పాటు ఆవశ్యకతను వివరిస్తామని చెప్పారు. వారి ఆధ్వర్యంలో కొడిమ్యాలలో పబ్లిక్ స్కూల్ మంజూరయ్యేలా కృషి



చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుర్రం నర్సయ్య,ఎఎంసివైస్ చైర్మన్ కొండూరి రాజేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలువేరి నారాయణ,వార్డు సభ్యులు రాపర్తి నర్సింగరావు, గ్రామస్తులు బోగ రవి,నాగరాజు,అంకం జనార్ధన్, సత్యనారాయణ,నసిరొద్దీన్,ప్రవీణ్, అనిల్,నాగార్జున్, పోచమల్లు,ఉద్యోగులు కొట్టాల తిరుపతి రెడ్డి, మల్లారపు రాజయ్య, నాంపల్లి మల్లేశం, సత్యనందం,తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాల పోచమ్మ తల్లికి ఘనంగా బోనాల సమర్పణ

ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఆదివారం గౌడ సంఘం ఆధ్వర్యంలో గౌడ సంఘం మహిళలు ఘనంగా బోనాలు తీశారు. ఈ సందర్భంగా పెద్ద చెరువు కట్ట కింద ఉన్న ముత్యాల పోచమ్మ తల్లికి మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలతో డప్పు చప్పుళ్లతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.గౌడ సంఘసభ్యులుపాల్గొన్నా రు.

# లక్ష్మీపూర్‌లో జానపద గేయం చిత్రీకరణ

ప్రజాపక్షం/గొల్లపల్లి : జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం లక్ష్మీ పూర్ గ్రామంలోని ప్రముఖ కళాకారుడుగోవిందుల జలపతి రచించిన జాన పద గేయం వీడియో షూటింగ్ చిత్రీకరణ ఆదివారం జరిగింది. గొప్పల కోసం అప్పులు చేసి ఇబ్బందులు పడుతున్న యువత స్థితిగతులపై ఈ వీడియో సాంగ్ ఉంటుందని గోవిందుల జలపతి తెలిపారు.ఈ కార్యక్రమంలో నటినటులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పక్షవాతంతో మంచానపడ్డ నిరుపేద కుటుంబం

ప్రజాపక్షం/ముత్తారం:పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు గ్రామానికి చెందిన గిరిజన కుటుంబం కటిక పేదరికంలో కొట్టుమిట్టాడుతోంది. కుటుంబ పెద్ద పోలం పోషలు ఇటీవల పక్షవాతానికి గురై మంచాన పడటంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉంది.అప్పటికే ఆయన భార్య మల్లక్క కాలు విరిగి ఇంటికే పరిమితం కాగా, ఇప్పుడు పోషలు కూడా అనారోగ్యం బారిన పడటంతో పరిస్థితి దయనీయంగా మారింది. వీరి కుమారుడు ప్రవీణ్ కూలీ పనులకు వెళ్తూ తన భార్యాపిల్లలతో పాటు, కదలలేని స్థితిలో ఉన్న తల్లిదండ్రులను పోషించలేక ఆర్థికంగా చితికిపోతున్నారు.వైద్య ఖర్చులకు, ఇంటి అవసరాలకు ప్రభుత్వం, దాతలు స్పందించి ఆర్థిక సహాయం అందించాలని ఆ కుటుంబం కన్నీరుమున్నీరుగా విలపిస్తోంది. వారికి స్మార్ట్ ఫోన్ కూడా లేనందున, సహాయం చేయదలిచిన వారు నేరుగా తమను సంప్రదించాలని కన్నీరు మున్నీరుగా విలపిస్తూ వారు కోరుతున్నారు.

# ముమ్మరంగా డ్రైనేజీ పూడికతీత పనులు

ప్రజాపక్షం/ముత్తారం:పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని సీతంపల్లి గ్రామంలో డ్రైనేజీ కాలువల పూడికతీత పనులను ముమ్మరంగా నిర్వహించారు.గ్రామ సర్పంచ్ ఇండ్ల కృష్ణవేణి సదానందం పర్యవేక్షణలో గ్రామపంచాయతీ సిబ్బంది ఈ పనుల్లో పాల్గొన్నారు. మురుగు నీరు నిలిచిపోకుండా, దోమల వ్యాప్తిని అరికట్టేందుకు కాలువల్లో పేరుకుపోయిన చెత్తను, పూడికను తొలగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామస్తుల ఆరోగ్యమే లక్ష్యంగా పారిశుద్ధ్య పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రజలు కూడా తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.

# ఇప్పపువ్వు నిల్వల కొనుగోలుకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాపక్షం/ఉట్నూర్:ఐటీడీఏపరిధిలో నిల్వ ఉన్న ఇప్ప పువ్వు కొనుగోలుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఉట్నూర్ ప్రాజెక్ట్ అధికారి మంద మకరందు తెలిపారు. ఉట్నూర్ పరిధిలోని వివిధ గోదాముల్లో నిల్వ ఉన్న 7,798 క్వింటాళ్ల ఇప్ప పువ్వును విక్రయించేందుకు టిజిజిసిసి లిమిటెడ్ చర్యలు చేపట్టింది. ఆసక్తి గల వారు దరఖాస్తు ఫారాలు, గోదాములు వారీగా నిల్వల వివరాలు, ధరావత్తు సొమ్ము, విక్రయ నియమ నిబంధనల కోసం ఉట్నూర్‌లోని టీజీజీసీసీ డివిజనల్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. అభ్యర్థులు ఈ నెల 18న సాయంత్రం 5 గంటలలోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు 9989198025, 9963076845 ఫోన్ నెంబర్లలో సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# బులియన్ మార్కెట్ నూతన కార్యవర్గం ఎన్నిక



ప్రజాపక్షం/ఆదిలాబాద్ అర్బన్: ఆదిలాబాద్ బులియన్ మార్కెట్ ఎన్నికలు ఆదివారం స్థానిక గుజరాత్ సమాజ్ సంఘ భవనంలో జరిగాయి. ఈ ఎన్నికల్లో సంఘం అధ్యక్షుడిగా బొల్లు దేవిదాస్, ప్రధాన కార్యదర్శిగా కట్ట రాజు భారీ మెజారిటీతో గెలుపొందారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా ఎన్నికైన దేవిదాస్ మాట్లాడుతూ తమ ప్యానెల్ గెలుపునకు సహకరించిన బంగారం, వెండి వర్తక ప్రతినిధులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. బులియన్ మార్కెట్ అభివృద్ధి, సభ్యుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కొత్తగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులను సంఘ సభ్యులు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# వివాహాలకు హాజరైన ఎమ్మెల్యే



ప్రజాపక్షం/ఉట్నూర్: ఉట్నూర్, ఇంద్రవెల్లి మండలాల్లో ఆదివారం జరిగిన పలు వివాహాలకు నిర్మల్ డిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ హాజరయ్యారు. ఉట్నూర్ మండలం లక్కారంలో మరికంటి వారి వివాహం, జెసిఎన్ ఫంక్షన్ హాల్లో రాథోడ్ వారి పెళ్లి వేడుకకు వెళ్లారు. అలాగే ఇంద్రవెల్లి మండలంలోని ఖన్నే ఫంక్షన్ హాల్లో ఉట్నూర్ మాజీ వైస్ ఎంపిపి బాలాజీ కుమార్తె వివాహం, చింతకర్రలో కోట్నాక్ వినాయక్, మినక్షీ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి జువ్వాడి సేవలు చిరస్మరణీయం

ప్రజాపక్షం /మల్లాపూర్ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు నియోజకవర్గానికి చేసిన సేవలు చిరస్మరణీయమని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆరవ వర్ధంతి వేడుకలలో భాగంగా సిర్పూర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు రత్నాకర్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారుఅలాగే మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో వర్ధంతిని వేడుకలను జరుపుకొని సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సిరిపూర్ గ్రామ సర్పంచ్ పెంట సౌజన్య శ్రీనివాస్, మాజీ సర్పంచ్ నల్ల బాపురెడ్డి, ఏఎంసి డైరెక్టర్ నల్ల శ్రీనివాస్,ఉప సర్పంచ్ సోమ నాగార్జున్ రెడ్డి, నాయకులు మాధవరెడ్డి, శ్రీధర్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జన సమితి 4వ ప్లీనరీ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఆదివారం తెలంగాణ జన సమితి పార్టీ మండల అధ్యక్షుడు కంతి రమేష్ ఆధ్వర్యంలో తెలంగాణ జన సమితి పార్టీ నాలుగవ ప్లీనరీ సమావేశాలకు సంబంధించిన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.అనంతరం రమేష్ మాట్లాడుతూ హైదరాబాద్ జలవిహార్‌లో ఈ నెల 12న తెలంగాణ జన సమితి పార్టీ 4 వ ప్లీనరీ సమావేశాలు ఆ పార్టీ అధ్యక్షుడు కోదండరాం ఆధ్వర్యంలో జరుగుతాయని ఈ ప్లీనరీకి మండలంలోని తెలంగాణ జన సమితి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రమేష్ కోరారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి కలాల ప్రవీణ్, ఎండి సలీం, గోవర్ధన్, లాడే రాజు,వినయ్, శ్యామ్,శివ,రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డ పుట్టిన ఇంటికి రూ.10 వేలు

## ఇచ్చిన హామీ నిలబెట్టుకున్న సర్దార్ రవీందర్ సింగ్



ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:రాజకీయాల్లో ఎన్నికల సమయంలో హామీలు ఇవ్వడం సహజం.. కానీ ఎన్నికలు ముగిసిన తర్వాత ప్రజల మధ్యే ఉంటూ ఇచ్చిన మాటను నిలబెట్టుకునే నాయకులు చాలా అరుదు. అలాంటి నాయకుడిగా మరోసారి నిలిచారు మాజీ మేయర్, రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పోరేషన్ మాజీ చైర్మన్, 58వ డివిజన్ కార్పోరేటర్ సర్దార్ రవీందర్ సింగ్. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా తన డివిజన్‌లో పుట్టిన ప్రతి ఆడబిడ్డకు రూ.10 వేలు ఆర్థిక సహాయం అందిస్తాను అని ప్రజలకు హామీ ఇచ్చిన సర్దార్ రవీందర్‌సింగ్ తాజాగా శ్రీ పైండ్ల రవళి ప్రశాంత్ దంపతులకు జన్మించిన చిన్నారి కుటుంబానికి స్వయంగా వెళ్లి రూ.10 వేల నగదు సహాయం అందజేశారు. ఆడబిడ్డ పుట్టిన ఇంట్లో ఆనందం రెట్టింపు కావాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ తనకు బాధ్యత అని, పదవులు ఉన్నా లేకపోయినా ప్రజా సేవ ఆగదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ దేవాలయానికి ఎరుకల కులస్తుల భారీ విరాళం

ప్రజాపక్షం/ముత్తారం :పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల పరిధిలోని అడవి శ్రీరాంపూర్ గ్రామంలో వెలసిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవస్థానానికి ఆదివారం ఎరుకల కులస్తులు రూ. 10,000 నగదును విరాళంగా అందజేశారు. ఎరుకల కుల సంఘం (ఏకలవ్య సంఘం) మండల అధ్యక్షులు కేతిరి సదయ్య,గ్రామ అధ్యక్షులు పల్లకొండ సారయ్య ఆధ్వర్యంలో ఈ విరాళాన్ని రేణుక ఎల్లమ్మ తల్లి గౌడ సంఘం కమిటీకి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కేతిరి మహేష్,కేతిరి అంజన్న, పల్లకొండ సురేష్,కుల బాంధవులు పాల్గొన్నారు. దేవాలయ అభివృద్ధికి తమ వంతు సహకారంగా ఈ విరాళాన్ని ఇస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

## సర్పంచ్ నిర్లక్ష్యం.. వెనక్కి వెళ్లిన నిదులు..?

### ప్రగతి ధర్మారంలో నిలినిపోయిన సిసిరోడ్డు పనులు

**ప్రజాపక్షం/రామాయంపేట:** గ్రామాబివృద్ధికి నిదులు రాక ఎంతోమంది ప్రజాప్రతినిదులు నాయకులు, ప్రభుత్వ అధికారుల చుట్టూ ప్రద క్షిణలు చేస్తుంటే ప్రగతి ధర్మారంలో మాత్రం అందుకు విరుద్ధంగా ఉంది. సర్పంచు నిర లక్ష్యం కారణంగా గ్రామానికి మంజూరైన ఎన్ ఆర్ఈజిఎస్ నిదులు సుమారు పది లక్షల రూపాయల సీసీ రోడ్డు నిదులు తిరిగి వెనక్కి వెళ్లిపోవడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. గ్రామాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ నిదుల కోసం పరితపించే నాయకులను మనం చూస్తుంటాం...కానీ వచ్చిన నిదులను సద్వినియోగం చేసుకోవడంలో ఆగ్రామ సర్ప ంచు పూర్తిగా విఫలమయ్యారనే విమర్శ లు ఉన్నాయి. ఈవ్యవహారంపై మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు సర్పంచును మంద లించినట్లు సమాచారం నిదులు రాక సర్పం చులు మదనపడుతుంటే వచ్చిన నిదులను వాడుకోవడంలో నిర్లక్షం ఎందుకని ప్రశ్నించి నట్లు తెలిసింది. భాద్యతయుతమైన పదవిలో ఉండి నిదులను వెనక్కి మళ్లే వరకు ఏం చేస్తు న్నారని గ్రామస్థులు కూడా నిలదీసినట్లు విని కిడి. ఊరిలో రోడ్ల పరిస్థితి అద్వాన్నంగా ఉ న్నా వచ్చిన నిదులు వాడుకోకపోవడంతో గ్రా మాల ప్రగతి కుంటుపడుతుందని ఆవేదన వ్య క్తం చేస్తున్నారు. అభివృద్ధి కోసం సమయం కేటాయించకుండా ఉంటున్న సర్పంచుపై గ్రా మస్థులు మండల పరిషత్ అభివృద్ధి అధికారి తో పాటు జిల్లా పంచాయతి అధికారికి పిర్యాదు చేయనున్నట్లు తెలిసింది.

## ప్రధాని మోదీ సభకు భారీగా తరలిన బిజెపి శ్రేణులు

### రాష్ట్ర నాయకుడు నత్తి మల్లేష్ ముదిరాజ్

**ప్రజాపక్షం/మనోహరాబాద్:** సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ భారీ బహిరంగ సభకు ఆదివారం బిజెపి రాష్ట్ర నాయకులు నత్తి మల్లేష్ ముది రాజ్, మండల అధ్యక్షులు బక్క వెంకటేష్ గౌడ్ ల ఆధ్వర్యంలో మనోహరాబాద్ మండలం లోని 17 గ్రామాలకు చెందిన బిజెపి నాయ కులు, కార్యకర్తలు, మహిళలు, నరేంద్ర మోదీ అభిమానులు ముందుగా కళ్ళకల్ గ్రామంలో సమావేశమయ్యారు. పార్టీ జెండాలు పట్టు కుని జై భారత్, జై బిజెపి, జై నరేంద్ర మోదీ అంటూ నినాదాలు చేస్తూ సభ కోసం ప్రత్యే కంగా ఏర్పాటు చేసిన నాలుగు బస్సుల్లో పెద్ద సంఖ్యలో మోదీ సభకు తరలి వెళ్లారు.ఈ సందర్భంగా నత్తి మల్లేష్ ముదిరాజ్ మాట్లా డుతూ, నరేంద్ర మోదీ మూడవసారి ప్రధాని అయిన తర్వాత మొదటిసారి తెలంగాణ రాష్ట్రానికి పలు అభివృద్ధి కార్యక్రమాలకూ శంకుస్థాపన చేసేందుకు వస్తున్నారని తెలి పారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపో తుందన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి సర్కార్ ఏర్పాటు చేయడం ఖాయమని పేర్కొన్నారు. నరేంద్ర మోదీ దిశా నిర్దేశ ప్రసంగాన్ని వీక్షించేందుకు బిజెపి నాయకులు, కార్యకర్తలు కాషాయ కందు వాలు ధరించి,పార్టీ జెండాలు పట్టుకొని ఉత్సా హంగా సభలో పాల్గొన్నారు.



## ఆదివాసీ ఆత్మగౌరవానికి అంకితమైన యోధుడు

### రామచందర్ సేవలు చిరస్మరణీయం



**ప్రజాపక్షం/మందమర్రి :** ఆదివాసీల హక్కులు, అస్తిత్వ పరిరక్షణ కోసం జీవితాంతం పోరాడిన ఆదివాసీ నాయక్ పోడ్ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు రామచందర్ వర్ధంతిని ఆదివారం మందమర్రిలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు భార్గవ్, గౌరవ అధ్యక్షుడు రాజ్‌కుమార్‌తో పాటు పలువురు నాయ కులు, కార్యకర్తలు పాల్గొని రామచందర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సంద ర్భంగా నాయకులు మాట్లాడుతూ, గిరిజన సమాజం ఎదు ర్కొంటున్న సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడంలో రామచందర్ కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ఆదివాసీల ఆత్మగౌరవం, హక్కుల పరిరక్షణ, అభివృద్ధి లక్ష్యంగా ఆయన స్థాపించిన ఆదివాసీ నాయక్ పోడ్ సేవా సంఘం ఎన్నో గ్రామాలను ఒకే తాటిపైకి తీసుకువచ్చిందని తెలిపారు.ఏజెన్సీ ప్రాంతాల్లో విద్య, ఉపాధి, భూహక్కులు, సంక్షేమ పథకాల అమలుపై నిరంతరం పోరాడుతూ ఆది వాసీ సమాజానికి దిశానిర్దేశం చేసిన మహానేతగా రామచం దర్ నిలిచిపోయారని పేర్కొన్నారు. సమాజ అభ్యున్నతి కోసం ఆయన చేసిన త్యాగాలు, సేవలు తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు.రామచందర్ ఆశయ సాధనకై సంఘం మరింత బలోపేతం కావాలని, ఆదివా సీల సంక్షేమం కోసం ఐక్యంగా ముందుకు సాగాలని నాయకులు పిలుపునిచ్చారు.సంఘం సభ్యులు,యువ నాయకులు,ఆదివాసీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న కుటుంబానికి అండ



**ప్రజాపక్షం/పెంచికలపేట్ :** మండలంలోని జల్లెడ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పోర్తేటి బిచ్చు కుటుంబాన్ని బీజేపీ నాయకులు పరామర్శించి తమ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు కొండగోర్ల విజయ్, పోర్తేటి ప్రభాకర్, జాడిశ్రీను, బద్ది శంకర్, తొర్రేం రాజేశ్వర్, మడవి చంద్రశేఖర్, 8వ వార్డ్ సభ్యురాలు తొర్రేం మానస కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.కుటుంబ యజమానిని కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొం టున్న ఆ కుటుంబానికి తక్షణ సహాయంగా 50 కిలోల బియ్యం మరియు 10 లీటర్ల వంట నూనెను అందజే శారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఆప దలో ఉన్న పేద కుటుంబాలను ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కొండ లింగయ్య, పోర్తేటి ధర్మయ్య,పోర్తేటి పాపయ్య, సాయి బాపు,తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలులో జాప్యం తగదు

### రేపు కలెక్టరేట్ల ఎదుట సిపిఐ(ఎం) ధర్నా

**ప్రజాపక్షం / నిర్మల్ టౌన్ :** రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి మొక్కజొన్న, జొన్న, వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు నష్ట కల్గకుండా చూడాలని భారత కమ్యూ నిష్టు పార్టీ (మార్క్సిస్టు) డిమాండ్ చేసింది . ఈ మేరకు రేపు రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ కార్యాలయం ముందు చేపట్టనున్న ధర్నాలను జయప్రదం చేయాలని కోరుతూ నిర్మల్ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం నూతన్ కుమార్, వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు డాకూర్ తిరు పతి, ఉపాధ్యక్షులు బర్కుంట గంగారాం, నాయకులు పొనగంటి నరేష్ కుమార్ మాట్లాడారు. ధాన్య ంకొనుగో లులో ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండిపడ్డారు. ముఖ్యంగా అకాల వర్షాల కారణంగా ధాన్యం నాని పోయి రైతాంగం ఆవేదన చెందుతున్నారని, సరైన యంత్రాంగం లేకపోవడమే ఈ పరిస్థితికి కారణమని వారు విమర్శించారు. రైతు పంట పండించడం కంటే అమ్ముకోవడంలోనే ఎక్కువ కష్టాలు పడాల్సి వస్తోందని పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రభుత్వం గిట్టుబాటు ధర చెల్లించడం లేదని వారు ఆరోపించారు. గత బి.ఆర్.ఎస్. పాలనలోలాగే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ రైస్ మిల్లర్లు తరుగు పేరిట 40 కేజీల బస్తాకు రెండు నుంచి మూడు కేజీలు అధనంగా తూకం వేస్తూ రైతులను దోచు కుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ యంత్రా గాన్ని పటిష్టం చేసి, తడిసిన ధన్యాన్ని సైతం బేషరతుగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు సమస్యల పరిష్కారం కోసం రేపు చేపట్టే కలెక్టరేట్ ధర్నాలో రైతులం దరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## దొంగలను పట్టుకున్న ఎస్ఐ అశోక్



**ప్రజాపక్షం / లోకేశ్వరం :** భైంసా మండలం చుచుంద్ గ్రామానికి చెందిన కొబ్బుల్లా మారుతి తండ్రి గంగాధర్ మరియు పిట్లోల్ల రాజు తండ్రి లక్ష్మ ణ్ అను వారు ఇద్దరు కలిసి తేదిః 08.05.2026 రోజున మధ్య రాత్రి 3 గంటల 20 నిమిషాలకు లోకేశ్వరం శివాలయంలో గోడదూకి దేవాలయంలోకి వెళ్ళి హుండి పగులగొడుతుండగా అలారం మొగడం వల్ల గ్రామస్తులు రావడంతో వారు తెచ్చుకున్న ద్విచక్ర వాహనాన్ని శివాలయం ముందు వది లిపెట్టి పారిపోయారు. తేదిః10.05.2026 రోజున ఉదయం ఏడు గంటలకు చుచుంద్ గ్రామంలో పోలీసులు కొబ్బుల్లా మారుతి, పిట్లోల్ల రాజు పట్టుకొని విచారించగా వారిద్దరు నేరాన్ని అంగీకరించారు. వీరిద్దరు చెడు వ్యసనా లకు బానిసయి సులభంగా డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో వీరిద్దరు కలిసి లోకేశ్వరంతో పాటు, బాగా పూర్ గ్రామంలో లక్ష్మీ నారాయణ దేవాలయం యందు రెండుసార్లు దొంగతనం చేశారు. మరియు లక్ష్మీ నారా యణ స్వామి దేవాలయానికి పక్కన ఉన్న గెస్ట్ హౌజ్ యందు కిటికీ అద్దాలు పగులగొట్టి గెస్ట్ హౌజ్ లోనికి వెళ్ళి బీరువా లోని డబ్బులు దొంగి లించారు. గత 10 రోజుల క్రితం మచ్‌కల్ గ్రామంలో పోచమ్మ దేవాల యంలో హుండీ పగులగొట్టి డబ్బులు దొంగతనం చేశారు. అదే రోజు రాంటెక్ గ్రామంలోని మహాదేవ దేవా లయంలో హుండీ పగులగొట్టి డబ్బులు ఎత్తుకపోయి నారు. ఏ.ఎస్.పి. సాయికిరణ్ మాట్లాడుతూ శివాల యంలో గొంగలను పట్టుకోవడంతో పత్రికా సమావేశం ఏర్పాటు చేసి లోకేశ్వరం గ్రామస్తుల సహాకారంతో అశోక్ మరియు సిబ్బంది చాకచక్యంగా పట్టుకోవడం జరిగిం దని, దొంగతనాలకు పాల్పడితే శిక్షలు తప్పవని ప్రజలకు ఇబ్బందులు కలిగించకుండా దేవాలయాలలో హుండీలు పగలగొట్టడం, దొంగతనాలు మానుకొని పనిచేసుకొని బ్రతకాలని ఏ.ఎస్.పి. సాయికిరణ్ తెలిపారు.

## మినీ ట్యాంకుల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సర్పంచ్



**ప్రజాపక్షం / లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని మన్మద్ గ్రామంలో నీటి సమస్యలు రాకుండా గ్రామ ప్రజలకు ఎల్లవేళలా నీరు ఉండేలా గ్రామంలోని వివిధ వార్డుల్లో మినీ ట్యాంకుల నిర్మా ణానికి భూమి పూజ చేసిన సర్పంచ్ లలిత భోజన్న ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని ఆయా వార్డుల్లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నీటి సమస్య ఉన్న దగ్గర మినీ ట్యాంకర్ల నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్య క్రమంలో ఉప సర్పంచ్ , మాజీ సర్పంచ్ శేఖర్ రెడ్డి , సాయిలు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ప్రజాపక్షం / నిర్మల్ జిల్లా :** భైంసా పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్, కిసాన్ గల్లి ఉన్నత పాఠశాలలో 20032004, పదో తర గతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహిం చారు. 22 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులందరూ కలుసు కోవడంతో ఆహ్లాదకమైన వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ ఉపాధ్యాయులను సన్మానించి, చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కరోనా సమయంలో విద్యార్థులు అందించిన సహాకారాన్ని ఉపాధ్యాయులు గుర్తు చేసుకుని అభినం దించారు. భవిష్యత్తులో పాఠశాలకు అవసరమైన సహాయం అందిం చడంతో పాటు సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పూర్వ విద్యార్థులు నిర్ణయించారు. అనంతరం అందరూ కలిసి సహాపంక్తి భోజనం చేశారు.

## బండి సంజయ్ తక్షణమే రాజీనామా చేయాలి

### పస్క నర్సయ్య, డిసిసి ప్రధాన కార్యదర్శి డిమాండ్

**ప్రజాపక్షం/ఆర్మూర్ :** చట్టాన్ని గౌరవించే నైతికత ఉంటే సహాయ మంత్రికి ఎంపీ పదవికి బండి సంజయ్‌వెంటనే రాజీనామా చేయాలి. నిందితుడు ఎవరైనా సరే చట్టం ముందు సమానులే ! బీజేపీ అగ్రనేత, ఎంపీ బండి సంజయ్ కుమారుడిపై అత్యంత తీవ్ర మైన పోక్సో చట్టం కింద కేసు నమోదు కావటం సమాజంలో తీవ్ర కలకలం రేపుతోంది. ప్రజాప్రతినిధిగా ఉంటూ సమాజానికి ఆద ర్శంగా నిలవాల్సిన ఒక ఎంపీ కుటుంబ సభ్యులే ఇలాంటి హేయ మైన కేసులో నిందితులుగా మారటం అత్యంత విచారకరం, ఈ వ్యవహారానికి నైతిక బాధ్యత వహిస్తూ బండి సంజయ్ వెంటనే తన సహాయ మంత్రికి, ఎంపీ పదవికి రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ డీసీసీ ప్రధాన కార్యదర్శి పస్క నర్సయ్యడిమాండ్ చేశారు. ఇత రుల తప్పులపై గొంతు చించుకునే బండి సంజయ్, ఇప్పుడు స్వంత కుమారుడిపై పోక్సో కేసు నమోదైతే ఎందుకు మౌనంగా ఉంటున్నారని ఆయన ప్రశ్నించారు. నైతిక విలువలు మాట్లాడే బీజేపీ నాయకులు దీనికి ఏం సమాధానం చెబుతారు. ?

**చట్టం అందరికి ఒక్కటే :** నిందితుడు సామాన్యుడైనా, ఎంపీ కొడు కైనా చట్టం దృష్టిలో ఒక్కటే. బాధితురాలికి న్యాయం జరగాలి. అధి కార బలం, రాజకీయ పలుకుబడి ఉపయోగించి ఈ కేసును పక్క దారి పట్టించే ప్రయత్నాలు జరిగితే సహించేది లేదన్నారు. పక్ష పాతం లేని విచారణ జరగాలి : ఈ కేసులోఏటువంటి రాజకీయ జోక్యం లేకుండా, పోలీసులు నిష్పక్షపాతంగా నిశితంగా దర్యాప్తు జరిపి నిందితుడికి కఠిన శిక్ష పడేలా చూడాలి.బీజేపీ నాయకత్వం తక్షణమే స్పందించి బండి సంజయ్‌తో రాజీనామా చేయించాలని లేని పక్షంలో మహిళల రక్షణ పట్ల ఆ పార్టీకి ఉన్న ద్వంద విధా నాన్ని ప్రజల ముందు ఎండగడుతూ పెద్ద ఎత్తున ఆందోళనలు చేప డుతామని హెచ్చరించారు.

## ఆర్ట్స్ కళాశాల అధ్యాపకుడికి అమెరికా యూనివర్సిటీ ఆహ్వానం

**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల జర్నలిజం విభాగాధిపతి డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డికి అమెరికాలోని ఎరోడెక్స్ రీసెర్చ్ యూనివర్సిటీ నుంచి అంతర్జాతీయ సదస్సులో పాల్గొనుటకు ఆహ్వానం అందినట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. అమెరికాలో మే 28, 29 తేదీలలో నిర్వహించనున్న అంతర్జాతీయ సదస్సులో మీడియా అధ్యయనాలు, డిజిటల్ కమ్యూనికేషన్, సమకాలీన జర్నలిజం ధోరణులపై డాక్టర్ ఆదిరెడ్డి తన పరిశోధనా పత్రాన్ని సమర్పించనున్నారని ఆమె వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయి విద్యా వేదికపై కళాశాల అధ్యాపకునికి ఆహ్వానం అందడం కళాశాలకు గర్వకారణమని ప్రొఫెసర్ జ్యోతి పేర్కొన్నారు. డాక్టర్ ఆదిరెడ్డి జర్నలిజం రంగంలో చేస్తున్న పరిశోధనలు, విద్యా సేవలు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం ఆనందదాయకమని ఆమె అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు డాక్టర్ ఆదిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

## గుండెపోటుతో ఉపాధి హామీ కూలీ మృతి



**ప్రజాపక్షం/వేలేరు :** వేలేరు మండలంలోని సోడశపల్లి గ్రామానికి చెందిన కీర్తి కొమురయ్య ఉపాధి హామీ పథకం ఎంజిఎన్ ఆర్ ఇ జి ఏస్ 100 రోజుల పనిలో భాగంగా సోడషపల్లి గ్రామ శివారులోని ఎర్రకుంట చెరువులో రోజువారీ కూలీ పనులు నిర్వహిస్తున్న క్రమంలో ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో ఆయనకు అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో అక్కడికక్కడే కుప్పకూలినట్లు తోటి ఉపాధి కూలీలు తెలిపారు. వెంటనే స్పందించిన సహచరులు చికిత్స నిమిత్తం హాస్పిటల్ కు తరలించే ప్రయత్నం చేసినప్పటికీ ఆయన మృతి చెందినట్లు తెలియడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుడు కీర్తి కొమురయ్య కుటుంబం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉండని, వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలని ఉపాధి కూలీలు, గ్రామస్తులు కోరుతున్నారు.సంఘటనా స్థలాన్ని ఎంపీడీఓ లక్ష్మి ప్రసన్న,ఎ పి ఒ విజయలక్ష్మి , కరుణాకర్, ఫీల్డ్ అసిస్టెంట్లు కొయ్యడ స్వామి, ఆకుల మల్లన్న, తదితరులు ఉన్నారు.

## ఎస్ఐగా పదోన్నతి పొంది బదిలీపై వెళ్తున్న రమేష్‌గౌడ్‌కు సన్మానం

**ప్రజాపక్షం/కొడకండ్ల:** మండలంలో ఏఎస్ఐగా సేవలందించిన కత్తి రమేష్‌గౌడ్ ఎస్ఐగా పదోన్నతి పొంది ఖమ్మం జిల్లాకు బదిలీ కావడంతో గిర్నితండా గ్రామ నాయకులు ఘనంగా సన్మానించారు. మాజీ జీసీసీ చైర్మన్ గాంధీ నాయక్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఆయన ఖమ్మం జిల్లాలో కూడా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జ్యోతి రవీంద్ర గాంధీ నాయక్, గిర్నితండ మాజీ సర్పంచ్ కుమార్ నాయక్, నాయకులు వెంకన్న, రాములు, సుధాకర్, శ్రీరాం, చందా, రాజన్న, నెహ్రూ, రాజు, రవీంద్ర గాంధీ, సోమ్లా, మంజ్యా, చందర్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## బానోతు మోహన్ పరిశోధన సమగ్ర మైనది



**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** తెలంగాణ రచయితల సంఘం, వరంగల్ ఆధ్వర్యంలో డాక్టర్ బానోతు మోహన్ రచించిన కాలుతున్న పూలతోట నవల సిద్ధాంత గ్రంథం, వ్యాసలత గ్రంథ రచనల పరిచయ సభ హనుమకొండ లోని వాగ్దేవి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో జరిగింది. జిల్లా తెరసం ప్రధాన కార్యదర్శి బిల్లా మహేందర్ అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో మోహన్ రచించిన గ్రంథాలను కేంద్రసాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ అంపశయ్య నవీన్, కవి, విమర్శకులు డాక్టర్ బన్న ఐలయ్య, తెరసం అధ్యక్షులు, కవి పొట్లపల్లి శ్రీనివాసరావు ఆవిష్కరించి మాట్లాడారు. అంపశయ్య నవీన్ మాట్లాడుతూ సలీం రచించిన కాలుతున్న పూల తోట నవలను డా.మోహన్ సమగ్రంగా తన పరిశోధన వ్యాసంలో వివరించిన తీరు బాగుందని, ఈ నవలను పరిశోధనకు ఎన్నుకొని అందులో విశేష అంశాలను, ఎయిడ్స్ వ్యాధి సంబంధించిన అనేక వివరాలను వివరంగా పొందుపరచాడని అన్నాడు. డాక్టర్ బన్న ఐలయ్య మాట్లాడుతూ ఈ సిద్ధాంత వ్యాసం కేవలం సాహిత్య లోకానికి మాత్రమే పనికి వచ్చేది కాదని, సమస్త మానవాళికి సంబంధించిందని, భూగోళంపై ఎక్కడెక్కడ మానవులు సంచరిస్తారో ఆ మానవులందరి ప్రయోజనానికి పనికి వచ్చే సిద్ధాంత వ్యాసం అని అభిప్రాయపడ్డారు. వ్యాసలత పుస్తకాన్ని సమీక్షించిన బండారి రాజ్ కుమార్ మాట్లాడుతూ రచయిత రాసిన వ్యాసాలు మంచి పరిశీలనతో పాటు అవగాహనతో కొనసాగాయని అన్నాడు. కార్యక్రమంలో కవులు గట్టురాధిక, కార్తీకరాజు, కోదం కుమారస్వామి, జితేందర్ సాహూట్, చిట్ల ప్రేమ్ కుమార్, బైరీ రంగారెడ్డి, అంజనీదేవి, రేణుక, నక్క కుమారస్వామి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడులు కార్మిక వర్గానికి మరణగంట



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** నాలుగు కార్మిక లేబర్ కోడ్లు దేశ కార్మిక వర్గానికి మరణగంట అని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక కోడ్ల నిబంధనలను నోటిఫై చేసిన నేపథ్యంలో ఆదివారం సీఐటీయూ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండ లోని అశోక జంక్షన్ లో గెజిట్ ప్రతులను దగ్ధం చేశారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు నశించాలి, లేబర్ కోడులను రద్దు చేయాలి, కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి, సిఐటియు జిందాబాద్, అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా సీఐటీయూ కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ. ఈ కార్మిక కోడ్లను కేంద్ర ప్రభుత్వం 2020లోనే పార్లమెంటులో ఆమోదింపజేసిందని, దేశవ్యాప్తంగా జరిగిన భారీ నిరసనల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఆ కార్మిక కోడ్లను అమలు చేయకుండా తాత్కాలికంగా విరమించుకుందని విమర్శించారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన అనంతరం బిజెపి ప్రభుత్వం కార్మిక కోడ్లను అమలులోకి తెచ్చిందని అన్నారు. ఇప్పుడు ఐదు రాష్ట్రాల్లో ఎన్నికల ఫలితాలు వెలువడిన తరువాత ఈ నిబంధనలను నోటిఫై చేసిందని విమర్శించారు. ఈ లేబరకోడ్లను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా జరుగు తున్న కార్మిక ఆందోళనలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేయడంలో భాగంగానే ఈ నోటిఫికేషన్ ఇచ్చిందని అన్నారు. ఇది కేంద్ర ప్రభుత్వానికి పెద్ద ఎదురుదెబ్బ అవుతుందని హెచ్చరించారు.లేబర్ కోడ్లు కార్మికుల సంక్షేమం కోసం తీసుకొచ్చినవి కావని, కార్పొరేట్ సంస్థలకు భారత కార్మిక వర్గం శ్రమ దోపిడీని చేసేందుకేనని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బరుపట్ల మహేష్, రొంటాల కోటేశ్వర్, యాస బాబు, మున్సంగి రఘు, ఎర్ర నరేష్, యాకూబ్, బొంకురి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మకు నిర్వహించిన కొమ్మూరి, లక్ష్మి నారాయణ నాయక్ పూజలు



**ప్రజాపక్షం/జనగామ టౌన్:** మండలంలోని పెంబర్తి గ్రామంలో జరిగిన దుర్గమ్మ పండుగ సందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ నిమ్మతి మహేందర్ రెడ్డి, పెంబర్తి గ్రామశాఖ అధ్యక్షులు గొలుసుల దుర్గేష్, సీనియర్ నాయకులు సంకిటి యాదగిరి ఆహ్వానం మేరకు దుర్గామాత ఆలయంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి, పీసీసీ సభ్యులు డా. లక్ష్మి నారాయణ నాయక్ ప్రత్యేక పూజలను నిర్వహించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు దుర్గమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఉపేందర్ రెడ్డి, నాయకులు వేముల్ల సత్యనారాయణ రెడ్డి, నూకల బాల్ రెడ్డి, కౌన్సిలర్ లోకమంతరెడ్డి, నాయకులు ప్రవీణ్, సుధాకర్‌రెడ్డి, కిష్టయ్య, రాజేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్లను సన్మానించిన ఎమ్మెల్యే ఆరూరి రమేష్



**ప్రజాపక్షం/హసన్ పర్తి :** వర్ధన్నపేట నియోజకవర్గం గ్రేటర్ వరంగల్ పరిధిలోని కార్పొరేటర్లను వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ఆదివారం సన్మానించారు.2వ డివిజన్ కార్పొరేటర్ లావుడ్య రవి నాయక్, 46వ డివిజన్ కార్పొరేటర్ మునిగాల సరోజనకరుణాకర్, 55వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు, 56వ డివిజన్ కార్పొరేటర్ సిరంగి సునీల్, 64 వ డివిజన్ కార్పొరేటర్ అవాల రాధికా రెడ్డి , 65వ డివిజన్ కార్పొరేటర్ గుగులోతు దివ్యరాణి రాజు నాయక్ కార్పొరేటర్లుగా ఐదు సంవత్సరాల పదవి కాలం విజయవంతంగా పూర్తి చేసుకొన్న సందర్భంగా వారిని సన్మానించిన వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని డివిజన్ల, విలీన గ్రామాల అభివృద్ధికి పాలకవర్గ సభ్యులు ఎంతగానో కృషి చేశారని, రానున్న కాలంలో పదవితో సంబంధం లేకుండా ప్రజా సేవలో నిరంతరం కృషి చేయాలని, వారి కష్టసుఖాలలో తాను ఎల్లప్పుడు భాగస్వామ్యమై ఉంటానని హామీ ఇచ్చారు.

## ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశంలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు



**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అలంకానిపేట గ్రామంలో సముద్రాల శ్రావణి మల్లికార్జున్ దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ రాంపెల్లి నిరోషా శ్రావణ్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ మాదాసు వెంకన్న, మాజీ సర్పంచ్ ఎడ్ల కృష్ణయ్య, వార్డు సభ్యుడు ఆకుల ఉప్పలయ్య, సీనియర్ నాయకులు ఎడ్ల సురేందర్, చిదరాల రమేష్, మాదాసు సారంగం, తదితరులు పాల్గొని గృహ యజమానులను ఆశీర్వదించారు. గ్రామంలో ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కలగాలని ప్రజా ప్రతినిధులు ఆకాంక్షించారు.

## మోదీ సభకు తరలిన నెక్కొండ మండల బిజెపి శ్రేణులు

**ప్రజాపక్షం/నెక్కొండ:** సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగసభకు వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని పనికరతో పాటు పలు గ్రామాల భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు భారీగా తరలివెళ్ళారు. జై శ్రీరామ్ నినాదాలతో ఉత్సాహంగా సభకు హాజరైన బిజెపి శ్రేణులు పార్టీ జెండాలతో సందడి చేశారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళడమే లక్ష్యంగా పార్టీ మరింత బలోపేతం అవుతుందని నాయకులు పేర్కొన్నారు.

## విద్యార్థులు వేసవి ప్రత్యేక శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/కమలాపూర్:** విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధి లక్ష్యంగా పిఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్, కమలాపూర్ నందు సమ్మర్ క్యాంపు నిర్వహించడం జరుగుతున్నదని, నేటి నుండి 15 రోజుల ప్రత్యేక వేసవి శిబిరం మొదలుకానుందని ప్రిన్సిపల్ అనిత తెలిపారు. ఈనెల 11 నుంచి 25 వరకు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు నిర్వహించబడుతుంది. ఈ క్యాంపు నందు వివిధ రకాల బోధనలు, నైపుణ్యాలు, స్పోకెన్ ఇంగ్లీష్, యోగ, మెడిటేషన్, స్టోరీ టెల్లింగ్, పుస్తక పఠనం, కంప్యూటర్ బేసిక్ పరిజ్ఞానం, క్రీడలు, సైన్స్ ఎక్స్పరిమెంట్స్, చిత్రలేఖనం, కుట్లు, అల్లికలు, క్రాఫ్ట్ కార్యక్రమాలు నిర్వహించబడునని, కావున ఆరో తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల పిల్లలు వచ్చి సద్వినియోగం చేసుకోగలరని, ఈ ప్రత్యేక వేసవి శిబిరాన్ని జిల్లా, మండల విద్యాశాఖ అధికారి పర్యవేక్షణలో నిర్వహించబడునని తెలిపారు.

## ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** రైతులు పండించిన వరి, మొక్కజొన్న ధాన్యం ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఐకేపీ మార్కెట్ కేంద్రాలలో ధాన్యం కొనుగోలు వేగం పెంచాలని సీపీఎం జిల్లా కమిటి సభ్యుడు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఐలమ్మ స్మారక భవనంలో సీపీఎం మండల కమిటి సమావేశం నిర్వహించగా వారు హాజరై మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల వద్ద గన్నీ బ్యాగులు, లారీలను సమృద్ధిగా అందించి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 11న జనగామ కలెక్టరేట్ ముందు జరిగే భారీ ధర్నాలో రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, ఇంద్రారెడ్డి, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## హైధరాబాద్ తరలిన బిజెపి శ్రేణులు

**ప్రజాపక్షం/పాలకుర్తి:** హైధరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్లో పీఎం నరేంద్ర మోదీ హాజరయ్యే బహిరంగ సభకు మండల బీజేపీ అధ్యక్షుడు రవి కుమార్ ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు హైధరాబాద్‌కు తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో బీజేపీ నాయకులు దొంగరి మహేందర్, శ్రీకాంత్, దుంపల సంపత్, సోమేశ్వర్, దేవరాజ్, సంతోష్, నిరంజన్, వెంకన్న, సమ్మయ్య, సోమయ్య, తదితరులున్నారు.